విశాలాంధ్ర కృష్ణా జిల్లా

జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ విడుదల

విశాలాంధ్ర-మచిలీపట్నం : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం లబ్ధిదారులకు మంజూరు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ జిల్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ రూపొందించిన " జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ 2023-24" లను సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ఏ నెలలో సంబంధిత అధికారులు లబ్ధిదారులకు అందజేయవలెనో షెడ్యూల్ వివరిస్తూ క్యాలెండర్లో పేర్కొన్నారు. జిల్లా అధికారులు వారి శాఖకు సంబంధించిన ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల సూచనల మేరకు పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ క్యాలెండర్లను జిల్లాలోని ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, గ్రామ, వార్డు సచివాలయాలకు పంపిణీ చేయాలని సంయుక్త కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శివ నారాయణ రెడ్డి, మచిలీపట్నం ఆర్డిఓ ఐ కిషోర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ చైతన్య, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం.వెంకటేశ్వర ప్రసాద్, డి ఎల్ డి ఓ సుబ్బారావు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో సోమవారం ఉదయం సంయుక్త కలెక్టర్ డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శివ నారాయణ రెడ్డి, మచిలీపట్నం ఆర్డిఓ ఐస్ కిషోర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ చైతన్య లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వారు సంబంధిత అధికారులను పిలిపించి ప్రజల విజ్ఞప్తులను తెలియజేసి సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, జడ్పీ సీఈవో జ్యోతిబసు, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిపిఓ నాగేశ్వర్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఎస్.ఈ.లు సత్యనారాయణ రాజు, రమణారావు, ముడ విసి రాజ్యలక్ష్మి, సిపిఓ వై శ్రీలత, డిఎస్ఓ పార్వతి,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షంసున్నీసా బేగం, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి సరస్వతి, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, సర్వే భూ రికార్డుల ఏడి గోపాల్, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీహరి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పాల సొసైటీలో రూ.78వేలు బోనస్ పంపిణీ



విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి గ్రామంలో మహిళల పాలనలోగల పాల కేంద్రంలో సోమవారం పాల బోనస్ పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పామర్రు, పెదపూడి ప్రధాన కేంద్రాల సూపర్వైజర్ కైలా రమేష్ పాల్గొని పర్యవేక్షించారు. కూచిపూడి లో కృష్ణా మిల్క్‌యూనియన్ 53 మంది సభ్యులకు రూ.68,754 లతోపాటు సొసైటీ రూ.9, 196 లను కలిపి రూ.77,950 ల బోనస్ను పంపిణీ చేశారు.. గత ఏడాది డిసెంబరు ఒకటి నుంచి ఈ ఏడాది మార్చి 31 వ తారీకు వరకు పాలుపోసిన సభ్యులకు ఒక లీటరుకు15 పైసలు చొప్పున కృష్ణా మిల్క్ యూనియన్ అందించి పాడి పరిశ్రమను ప్రోత్సహిస్తోందని వెల్లడి చేశారు. సొసైటీ అధ్యక్షురాలు పైడిపాముల మనోహరం ఆధ్వర్యంలో కొనసాగిన ఈ పంపిణీలో వేతన కార్యదర్శి మహంకాళి సత్య శ్రీనివాస్, టెస్టర్ లంకపల్లి సుబ్రహ్మణ్యం, డైరెక్టర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కుటుంబానికి వెన్నుపోటు పొడిచిన నాని : రావి

విశాలాంధ్ర-గుడివాడ : రాజకీయ వ్యభిచారి ప్రతి విషయంలోను ఎన్‌టీఆర్ కుటుంబాని, గుడివాడ ప్రజలకు వెన్నుపోటు పొడిచిన అసలైన వ్యక్తి కొడాలి నాని కాదా అని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో అభినవ జగనాసుర అనే బ్రోచర్లను దగ్ధం చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ గుడివాడకు చేసిన అభివృద్ధిని గాలికి వదలి, నందమూరి తారక రామారావు కుటుంబ సభ్యులైన హరికృష్ణ, అయన కుమార్డు జూనియర్ ఎన్‌టిఆర్‌ను వాడుకుని వారి కుటుంబంలో మధ్య చిచ్చు పెట్టిన వ్యక్తి నేడు చంద్రబాబు వెన్నుపోటు దారుడు అంటు విమర్శించడం చూస్తుంటే గురివింద సమేత గుర్తుకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ. నియోజవర్గ తెలుగుయువత అధ్యక్షుడు గోవాడ శివా, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, నాయకులు షేక్ జానీషరీఫ్, అసలేటి నిర్మల, జబీన్, నున్న పృధ్వీ, దాసు శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు రూ.25 వేలు విరాళం

విశాలాంధ్ర-గన్నవరం : దావాజిగూడెంలోని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రానికి కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన సంఘ సంస్కర్త సూరి పవన్ కుమార్ సోమవారం రూ.25 వేలు ఇచ్చారు. బైరి రంజిత్ తుల్లిమిల్లి చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం పరిశీలన

విశాలాంధ్ర-గన్నవరం : మండలంలో కురుస్తున్న వర్షాలతో నష్టపోయిన ధాన్యాన్ని మండల వ్యవసాయ అధికారి తేజశ్రీ పరిశీలించారు. మండలంలో రబీ పంటగా కోసి కళల్లో ఆరబెట్టుకున్నారు వరి 500 ఎకరాలు మొక్కజొన్న 200, జొన్న 150రెండు వందల కోసి ఆరబెట్టుగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వల్ల తడిసి పోవటంతో నష్టపోయిన రైతులను దగ్గరకు వెళ్లి నష్టపరిహాన్ని అంచనా వేశారు. అధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు.

కృష్ణపట్నం నుండి మొదటి గతి శక్తి మల్టీ మోడల్ రైల్ ప్రారంభం



విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్‌లో కొత్తగా ప్రారంభించబడిన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్.గతి శక్తి రైల్ మల్టీ-మోడల్ కార్గో టెర్మినల్ నుండి సోమవారం తెల్లవారుజామున మొదటి ఆయిల్ రేక్‌ను ప్రారంభించింది.గత నెల 26న నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) గతి శక్తి రైల్ మల్టీ-మోడల్ కార్గో టెర్మినల్ (జిసిటి)ని బయటికి పెట్రోలియం ఆయిల్ లూబ్రికెంట్ల నిర్వహణ కోసం ప్రారంభించింది. కొత్త జిసిటిని ప్రారంభించిన తర్వాత, హై స్పీడ్ డీజిల్ మోటార్ స్పిరిట్‌తో కూడిన మొదటి ట్యాంకర్ రేక్ బిపిసిఎల్‌ను చెర్లపల్లికి పంపించారు.2693 టన్నుల పెట్రోలియం ఆయిల్ లూబ్రికెంట్లను 50 ట్యాంక్ వ్యాగన్లలో లోడ్ చేసి రూ. 35.36 లక్షలు డివిజన్ ఆదాయం పొందింది.విజయవాడ డివిజన్‌లో మొట్టమొదటి గతి శక్తి కార్గో టెర్మినల్ ఇదే.ఈ బిపిసిఎల్ గతి శక్తి టెర్మినల్ పూర్తిగా ప్రైవేట్ భూమిలో అభివృద్ధి చేయబడింది, వెంకటాచలం - కృష్ణపట్నం సెక్షన్‌లోని కృష్ణపట్నం స్టేషన్ ద్వారా సేవలు అందిస్తోంది. డివిజన్‌కు కొత్త జిసిటి మరో ఆభరణంగా నిలిచిందని, భవిష్యత్తులో లోడింగ్‌కు భారీ అవకాశాలున్నాయని, పోర్టు పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయన్నారు.డీఆర్ఎమ్ కొత్త వస్తువులను అన్వేషించాలని డివిజన్ యొక్క సరుకు రవాణా సాధారణ ట్రాఫిక్ కాకుండా విస్తరించాలని సిబ్బందికి సూచించారు.

వాడవాడలా ఘనంగా మేడే

మచిలీపట్నం

మచిలీపట్నం

మచిలీపట్నం

మచిలీపట్నం

గూడూరు

గన్నవరం

ఉంగుటూరు

కూచిపూడి

కూచిపూడి

చల్లపల్లి

పెదపారుపూడి

గుడివాడ

గుడివాడ

ఉయ్యూరు

పమిడిముక్కల

ఘంటసాల

ఘంటసాల

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రపంచ కార్మిక వర్గ చిరస్మరణీయమైన 137వ మేడే ఉత్సవాన్ని మచిలీపట్నంలో ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక బలరామునిపేటలో కామ్రేడ్ తురక అచ్చయ్య విగ్రహం వద్ద మే డే జండాను వేముల వెంకటేశ్వరరావు ఎగురవేయగా ఏఐటీయూసీ జిల్లా ఉపప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్పు మాట్లాడుతూ 1886 సంవత్సరంలో చికాగో నగరంలో 8 గంటల పని కోసం ప్రాణత్యాగం చేసి పోలీసుల తుపాకి గుళ్ళకు బలైపోయి రక్తం మడుగులో కొట్టుమిట్టాడుతూ వారి ఒంటిపై వస్త్రాన్ని ఆ రక్తంలో ముంచి పైకి లేపినదే ఈ మేడే జండా అని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎనిమిది గంటల దినాన్ని 12 గంటలకు మార్చాలని 44 కార్మికచట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను కార్పొరేట్ యజమానులకు కట్టు బానిసలుగా చేయడానికి చూస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తుందని వీటిని ఎదుర్కొనటానికి మన కార్మిక చట్టాలను మన హక్కులను పరిరక్షించుకోవడానికి మన అందరం ఐక్య ఉద్యమాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. స్థానిక ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ వద్ద సీనియర్ ఉద్యోగి సోమశేఖర్ జండా ఆవిష్కరణ చేయగా కార్మికులను ఉద్దేశించి డిపో ఆర్టీసీ రీజినల్ కార్యదర్శి వైవి రావు కార్యదర్శి రాజేష్ యాదవ్ సుంకర రాఘవరావు సిసిఎస్ డైరెక్టర్ రాంబాబు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి డి కృష్ణ, ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షులు ఒంటి పులి లక్ష్మణ్‌రావు తురకా లక్ష్మణ్‌రావు, గోపాల్, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి ఒడుగు రత్నకుమారి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ గ్యారేజ్ ఎంప్లాయిస్ సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఒడుగు చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ కార్గో ఏఐటీయూసీ స్థూపం వద్ద ఏఐటీయూసీ నాయకులు లింగం ఫిలిప్ మేడే జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సుంకర రాఘవ, రాజేష్ యాదవ్, జి దుర్గారావు, శ్రీను, వెంకటేష్, ఒడుగు రత్నకుమారి, ఒడుగు చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జెండాను మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఏఐటీయూసీ జెండాను లింగంఫిలిప్ ఏజెన్సీ సీపీఐ జెండాను ఆర్ఎంఓ ఎగురవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ స్టాఫ్, వైద్య సిబ్బంది, డాక్టర్లు, టెక్నికల్ సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు, సెక్యూరిటీ, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బెల్లంకొండ కోటేశ్వరరావు, కరెడ్ల అంజనా కుమార్, అశ్విని, నాగేశ్వరమ్మ, కొడుకు రత్నకుమారి, చైతన్యకుమార్, ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షులు ఒంటిపులి లక్ష్మణరావు, ఏపీసీ అధ్యక్షులు కోటేశ్వరరావు, అంజనా కుమారు నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద డిప్యూటీమేయర్ లంకా సూరిబాబు జండా ఆవిష్కరించి మాట్లాడారు. సీనియర్ కామ్రేడ్ వెంకటేశ్వరరావు స్థూపానికి దండ వేశారు. కరపాటి సత్యనారాయణ లింగం ఫిలిప్, బెల్లంకొండ కోటేశ్వరరావు, లంకా సూరిబాబు, ఎర్రంశెట్టి ఈశ్వరరావు మాట్లాడినారు ఈ కార్యక్రమంలో కర్నాటి అర్జున్‌రావు, తాడిపర్తి రామకృష్ణ, కరపాటిస్వామి, ఒడుగు రత్నకుమారి, ఒడుగు చైతన్యకుమార్, మున్సిపల్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో...

స్థానిక సీపీఐ కార్యాలయంలో మేడేని పురస్కరించుకొని సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి తాటిపర్తి తాతయ్య జండా ఆవిష్కరించారు.

చల్లపల్లిలో...

మేడే దినోత్సవ వేడుకలు అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వక్కలగడ్డ గ్రామంలో సీపీఐ కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు పార్టీ జెండా ఆవిష్కరించారు. కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ రైతు సంఘం జెండా ఆవిష్కరించగా యువజన సమైక్య జెండాను లంక నాగమల్లి ఆవిష్కరించారు. కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అడ్డాడ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ఆవిర్భవించిన కార్మికుల దినోత్సవమని, ప్రతి కార్మికుడు తన హక్కులు సాధించుకోవడం కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వక్కలగడ్డ గ్రామ శాఖ కార్యదర్శి నక్క శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు మల్లుపెద్ది బోసు, అట్లూరి వెంకటేశ్వరరావు, కొల్లూరు శ్రీధర్, ప్రజానాట్యమండలి నాయకులు శేషు, రాజా తదితరులు పాల్గొన్నారు.

పెడనలో

పట్టణంలో మేడే ఉత్సవాలను సీపీఐ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తొలుత బ్రహ్మపురం వివేకానంద పార్క్ వద్ద మాజీ వైస్ చైర్మన్ బళ్ళ గురునాథరావు, బంగ్లా స్కూల్ వద్ద పైడమ్మ తల్లి హమాలి రిక్షా ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నూతనంగా స్థూపావిష్కరణ చేసి మేడే జెండాను ఎగరవేసి స్వీట్లు పంచి, కార్మికులకు ఎర్రటవెల్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ నాయకుడు కట్టా హేమ సుందరరావు, బస్టాండ్ దగ్గర జరిగిన స్థూపం వద్ద తుమ్మా చిన కొండయ్య, మరియు కృష్ణ తులసి థియేటర్ దగ్గర జరిగిన స్థూపం వద్ద పడవల కోటిలింగం మేడే జెండాను ఎగరవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకుడు కట్టా హేమ సుందరరావు మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో కార్మిక పోరాటాల ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని భారతదేశంలో 1948లో ఏఐటీయూసీ పోరాటాలతో 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇసాక్, మహమ్మద్ అబ్దుల్లి హై, బూసం బాలసుబ్రమణ్యం, కట్టా ఉమామహేశ్వరరావు, లక్ష్మీ శ్రేష్టి ప్రసాద్, శ్రీను, రావూరి, భాస్కరరావు, గుత్తి పూర్ణ, కుర్మా విఘ్నేశ్వరరావు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరులో...

మేడే భాగంగా సోమవారం ఉయ్యూరు, కంకిపాడు, పెనమలూరు మండలల్లో సీపీఐ జిల్లా ఇన్‌చార్జి టి తాతయ్యా ముఖ్యధితిగా పాల్గొని ప్రసంగించారు. డా. బి. ఆర్ అంబేద్కర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలోని ఎఐటియూసి నేతలు చినఓగిరాల నుంచి తాడిగడప వరకు ఆటో వర్కర్స్ యూనియన్ వారు ఆటో ర్యాలీను నిర్వహించారు. చిన ఓగిరాలలో సీనీయర్ నేత మిక్కిలినేని రాధాకృష్ణ, కంకిపాడులో నేత పాశం రవికుమార్, తాడిగడపలో ఎఐటీయూసీ నేత తాతయ్యా జెండాను ఆవిష్కరించారు. కార్మికులు అంటే చినచూపు ఉందని, అదే కార్మికుడు లేకపోతే సమాజమే స్థంభిస్తుందని తాతయ్యా అన్నారు. ఇందులో నేతలు నియోజకవర్గ సీపీఐ ఇన్‌చార్జి మున్నంగి నరశింహరావు, ఆటో యూనియన్ నేతలు ఎం జోజిబాబు, మట్టా మహేష్, గంటా మహేష్, గొడవర్తి రవిచంద్ర, దేవదాసు, కొండా, లక్ష్మీ నరసయ్య, రఫీ, నాగరాజు, ఇబ్రాయిల్, దిలీప్ కుమార్ పాల్గోన్నారు.

గూడూరులో...

మండలంలోని పోలవరం, ఐదుగుళ్లపల్లి, ఆకులమన్నాడు. కప్పలదొడ్డి గ్రామాలలో కార్మిక దినోత్సవ వేడుకలు చేనేత కార్మికులు ఘనంగా నిర్వహించారు. సీపీఐ నాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పేరిశెట్టి ఉమాకాంతం, పిచ్చుక సోమేశ్వరరావు, మల్లికార్జునరావు మాట్లాడుతూ మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలోని కొందరు రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో కార్మిక వర్గానికే కాకుండా ప్రపంచమంతటికి కొత్త వెలుగును అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జాగ బత్తుల ఉమామహేశ్వరరావు, పిచ్చుక నరేష్, కుర్మా శ్రీనివాసరావు, పిచ్చుక సుబ్రహ్మణ్యం, నున్న హేమకోట సుబ్రహ్మణ్యం, ఊటుకూరి చిన్మయ లింగం, మేడక మోక్ష నందరావు, ఈశ్వరరావు, శ్యామ్, బాలు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

గన్నవరంలో...

ప్రపంచ కార్మికుల విజయమే మేడే అని సీనియర్ కామ్రేడ్ ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు వెంకటరత్నం అన్నారు. సోమవారం 137వ మే సందర్భంగా మండలంలోని గొల్లనపల్లి వెంగళ్ల రంగారావు, బిబిగూడెంలో కామ్రేడ్ బోయపాటి శివరామకృష్ణయ్య, గన్నవరం సీపీఐ కార్యాలయంలో సీనియర్ కామ్రేడ్ పెద్దు వెంకటరత్నం, దావాజిగూడెం సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కమాల ఉమామహేశ్వరరావు, అల్లపురం గోపాలకృష్ణయ్య, బుద్దవరంలో కామ్రేడ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, ఎర్రజెండా వేగురవేసి మే డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో కార్మికలోకం 8 గంటలు పని దినాలు సాధించారని అన్నారు. భారతదేశంలో కార్మిక సంఘం ఏఐటీయూసీగా ఆవిర్భవించిందని అన్నారు. నేటి సాధించుకున్న కార్మికచట్టాలు రద్దు చేశాయని ఆరోపించారు. ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, కాట్రగడ్డ రామచంద్ర జోషి, కట్టవరపు విజయరావు, సీహెచ్ వెంకటేశ్వరరావు, మోహనరావు, భవానీప్రసాద్, వెంకటేశ్వరవు, ఎస్ శంకరవు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో...

నేటి పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకువస్తున్నాయని సీపీఐ ఉంగుటూరు కార్యదర్శి శనగల సుబ్బారెడ్డి ఆరోపించారు. సోమవారం మే డే సందర్భంగా ఉంగుటూరు మండలంలో తెల్లప్రోలులో కార్యదర్శి సుబ్బారెడ్డి ఎర్రజెండా ఎగురవేశారు. పెద్ద అవుటపల్లిలో జీలకర్ర వెంకటేశ్వరరావు వేగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎం సాంబయ్య, వై నాగరాజు, దళిత సంఘం అధ్యక్షులు బుచ్చి బాబు, కట్టవరపు విజయరావు, చాంగంటిపాటి భవాని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడిలో..

మొవ్వ మండలంలో సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం 'మే డే'వేడుకలను పండగ వాతావరణంలో నిర్వహించారు. కూచిపూడి సెంటర్లో ఏఐటిసి పతాకాన్ని సీపీఐ పామర్రు నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సీపీఐ జెండాను ముఠా కార్మికుడు అద్దంకి వెంకటేశ్వరరావు ఎగరవేశారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సంగీతరావు, కూచిపూడి శాఖ కార్యదర్శి కొండా నాగేశ్వరరావు, ముఠా కార్మికులు (ఏఐటీయూసీ), గోగినేని సోమయ్య, పామర్తి శ్రీనివాసరావు, పామర్తి వెంకటేశ్వరరావు, బండారు వెంకటేశ్వరరావు, కుంభా నాగరాజు, పిండి నాగరాజు, పర్వతం బాపయ్య తదితరులు పాల్గొన్నారు. కాజ శివారుమట్ల మాలపల్లిలో, కూచిపూడి, పెదపూడి సెంటర్‌లోని కార్యాలయంలో సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీతరావు, పెదముత్తేవిలో లింగమనేని వెంకటేశ్వరరావు, కళాయి గుంటలో చందోలు నాగేశ్వరరావు, గోధుమలు సద్గుణ రావులు, కోసూరు బొద్దులూరు జగన్మోహనరావు వద్ద శాఖ కార్యదర్శి బోరుకాటి నరసింహరాజు, వేమూరి వెంకట కృష్ణయ్య స్థూపం వద్ద నియోజకవర్గ సభ్యులు కోసూరు వెంకట అప్పారావు, మంత్రి పాలెం లో కుంపటి నాగమల్లి, భట్లపెనుమర్రులో జువ్వనపూడి రవి జండాలని ఎగురు వేశారు.

కాజలో..

మొవ్వ మండలంలోని కాజగ్రామంలో సోమవారం మేడే సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ సుధాకరరావు జెండాను ఎగరవేయగా సీనియర్ కామ్రేడ్, జిల్లా చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు కోదాటి నారాయణరావు, శాఖ కార్యదర్శి నందం వెంకటేశ్వరరావు, పార్టీ సభ్యులు చిరందాసు సత్యనారాయణ, పంచల మోహన్రావు, నందం నరసింహారావు, కోదాటి వెంకటేశ్వరరావు, కోదాటి కనకదుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో..

కార్మికులు తమ హక్కుల కోసం పోరాడుతూ తమ బాధ్యతలను కూడా విస్మరించరాదని కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు, సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీతరావు సూచించారు. మొవ్వలో మేడే దినోత్సవం సందర్భంగా సోమవారం తొలిసారిగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు అయినశ్రీ వేణుగోపాలస్వామి కాటా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని వారికి పలు సూచనలు ఇచ్చారు. యూనియన్ అధ్యక్షుడు శీలం కాటయ్య, ఉపాధ్యక్షుడు, జువ్వనపూడి సంజీవరావు, కార్యదర్శి కొమ్ముకరి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొడాలి రామకృష్ణ, కోశాధికారి శీలం రాంబాబు పాటు మొవ్వ మండల సిపిఐ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, కూచిపూడి శాఖ కార్యదర్శి కొండా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో...

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మండలంలోని పెనుమత్స వీరంకిలాకు తదితర గ్రామాలలో కార్మికులు సోమవారం అరుణ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ గొట్టిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులు ఐక్యతగా ఉంటేనే హక్కులు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.సత్యనారాయణ, మల్లేశ్వరరావు, వై.గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడిలో ...

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన పెదపారుపూడి పంచాయతీ కార్యాలయం ఎదుట మేడే జెండాను మండల కార్మిక నాయకురాలు ఉప్పలపాటి అనూష సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ ఆనాడు మహానాయకులు ఎన్నో పోరాటాలు చేసి సంపాదించుకున్న హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోడీ ఆధ్వర్యంలో సామాన్యమైన మానవుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ డివిజన్ నాయకులు గంగాధర్ ప్రసాద్, వెంకటేశ్వరరావు, కృష్ణారావు, దానియేలు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో...

పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక 137వ దినోత్సవ మేడే వేడుకలను సోమవారం ఘనంగా జరిగాయి. మేడేను పురస్కరించుకుని వాడవాడలా ఎర్రజెండా రెపరెపలాడింది. స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో, నూతన పురపాలక సంఘ కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్‌ల వద్ద ఏర్పాటు చేసిన కార్మిక జెండాను ఏఐటీయూసీ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాశ్‌బాబు, దుంపల వెంకటనరసింహారావు, రంగారావులు జెండాలను ఎగురవేశారు. అనంతరం ఏఐటీయూసీ నాయకులు ర్యాలీగా పట్టణంలో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మే డే వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణ ముఠా వర్కర్స్ ఏఐటీయూసీ నాయకులు దుంపల నాగేశ్వరరావు జెండా ఎగురవేశారు. పట్టణ ముఠా వర్కర్స్ యూనియన్ మేస్త్రిలు బి.నాగరాజు, ఎం.పద్మారావు, గౌరినాయుడు, జి.దుర్గారావు, బపనయ్య తదితరులు పాల్గొన్నారు. కార్మికులు ఐక్యతతో ఉంటేనే తమ హక్కుల సాధన సాధ్యమవుతుందని ఏఐటీయూసీ నాయకులు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రైల్వేస్టేషన్ వద్ద, స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు గుడిపూడి బాబూరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎంప్లాయూస్ యూనియన్ ఆధ్వర్యంలో...

ఆర్టీసీ ఎంప్లాయూస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.బాలాజీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్.టి.సి. డిపో ఆవరణలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో యూనియన్ నాయకులు విఆర్ ప్రసాద్ జెండా ఎగురవేయిచారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.వి రమణ వి.రాజేష్ కె.రంగయ్య, ఎం. వెంకటేశ్వరరావు, జె.సుబ్రమణ్యం, పి.కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘంటశాలలో ...

మండల కేంద్రమైన ఘంటసాల గోటకంలో సిపిఐ సీనియర్ నాయకులు నల్లమోతు పెద్దిరాజులు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు కోదాటి నాగయ్య, ఉమామహేశ్వరరావు, మల్లేశ్వరరావు, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు. శ్రీకాకుళంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు కోడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నడిగట్ల బిక్షంరాజు, అర్జున్ రావు, తదితరులు పాల్గొన్నారు. గోగినేనిపాలెంలో అవనిగడ్డ ఏరియా కార్యదర్శి గుత్తికొండ రామారావు ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు అత్తలూరు గోపాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కుంపటి వెంకటేశ్వరరావు, సీపీఐ నాయకులు కొడాలి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రైతులు సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం



విశాలాంధ్ర-పమిడిముక్కల: నియోజకవర్గ లో అకాల వర్షాలతో రైతులు పడుతున్న ఇబ్బందులు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో రైతులు సమస్యలు పరిష్కార సమావేశ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చోరగుడి తాడంకి రైతులు ధాన్యం కొనుగోలు విషయంపై ఫిర్యాదు చేశారు.దీనిపై స్పందించి ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ రైతులు ఆర్బికే ద్వారా ఆఫ్లైన్ ద్వారా పంపిన ధాన్యం త్వరలో సొమ్ము చెల్లిస్తామని తెలిపారు.రైతులు రెండు సార్లు ధాన్యం తోలవలసి వస్తే కొనేందుకు పలు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రంగు మారిన ధాన్యాన్ని అధికారులు నుండి తగిన సమాచారం రాగానే కొనుగోలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యంపిపి కాసాని వేద సుప్రజా తహశీల్దార్ డి. రాజ్యలక్ష్మి సివిల్ సప్లయ్స్ మేనేజర్ శ్రీధర్ పలువురు రైతులు పాల్గొన్నారు.

రవిబాబు అకాల మృతి



విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని దూళవానిగూడెంలో పొనుగుమాటి రవిబాబు అకాల మరణ వార్త ఆ గ్రామ టీడిపి అధ్యక్షుడు మదిరి శ్యామ్ ద్వారా తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా మృతదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి, నివాళులర్పించి, ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంతిమయాత్రలో భాగంగా శవ పేటికను వర్ల మోయటం విశేషం. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దగాని లెనిన్ బాబు, మదిర అభిమన్యుడు, కలపాల కిషోర్, దూళ జమ్మి బాబు, తదితరులు పాల్గొన్నారు.

6, 7 డివిజన్లలో...

దాసరిభవన్‌వద్ద

కా.మార్కెట్

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

హక్కుల సాధనకు ప్రతీక ఎర్రజెండా : జల్లి విల్సన్

34వ డివిజన్

36వ డివిజన్

25వ డివిజన్

61వ డివిజన్

బిసెంట్‌రోడ్డు

ఈఎస్ఐ

58వ డివిజన్

లెనిన్‌భవన్

కొత్త గవర్నమెంట్ ఆసుపత్రి

పటమట

24వ డివిజన్

35వ డివిజన్

53వ డివిజన్

విజయవాడ రూరల్

17,18వ డివిజన్

తిరువూరు

తిరువూరు

బస్టాండ్

గంపలగూడెం

కంచకచర్ల

పెనుగంచిప్రోలు

విస్సన్నపేట

ఏకొండూరు

నందిగామ

విశాలాంధ్ర-నెట్‌వర్క్ : కార్మిక, కర్షకుల హక్కుల సాధనకు, సంక్షేమ రాజ్య స్థాపనకు ప్రతీక ఎర్రజెండా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సీపీఐ 6, 7 డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సోమవారం బందుల దొడ్డి సెంటర్ బోయపాటి మాధవరావు గ్రంథాలయం వద్ద సీపీఐ 6, 7 డివిజన్‌ల ఇన్‌చార్జ్ అప్పురబోతు రాము అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జల్లి విల్సన్ బోయపాటి మాధవరావు స్మారకస్థూపం వద్ద అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నేడు కార్మికవర్గం ప్రాంతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా మేడే ఉత్సవాల్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. పూర్వం సమాజంలో ఎట్టిచాకిరి వ్యవస్థ ఉండేదన్నారు. ఫ్యాక్టరీ యజమాన్యాలు, పెట్టుబడిదారులు రోజుకు 20 గంటల పాటు పనిచేయిం చుకుంటూ కష్టజీవుల శ్రమదోపిడీ చేసేవారని చెప్పారు. న్యాయమైన కూలిరేట్లు లేకుండా పని చేయిస్తున్న పరిస్థితుల్లో అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ చికాగో నగరంలో కార్మికవర్గ యజమాన్యాలపై తిరుగుబాటు చేసిందని దాంతో పెట్టుబడిదారులు కాల్పులు జరపగా 8 మంది అమరులైయ్యారని తెలిపారు. ఆ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి రక్తంతో తడిసిందే మన ఎర్రజెండా అని వివరించారు. ఎవరైతే హక్కులు సాధించుకోవాలని అనుకుంటారో వారు ఎర్రజెండా చూపిస్తారని చెప్పారు. ఎన్జీవోలు, ఉపాధ్యాయులు వారి హక్కుల సాధన కోసం బీఆర్‌టీఎస్ రోడ్డులో జరిగిన నిరసన ప్రదర్శనలో ఎర్రజెండా చూపించారని గుర్తు చేశారు.

ఎర్రజెండాను మర్చిపోవద్దు:

పాలకులు ప్రజాసమస్యలను పట్టించుకోరని కేవలం సంపాదనపైనే దృష్టి పెడతారని ఆరోపించారు. ఎక్కడి నుంచో నగరానికి వలస వచ్చిన వారికి సీపీఐ అన్ని వసతులు కల్పించిందన్నారు. ఇల్లు, విద్యుత్, మంచినీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించి వారికి అండగా కమ్యూనిస్టు పార్టీ పని చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఎరజ్రెండాను మర్చిపోవద్దని హితవు పలికారు. కమ్యూనిస్టు పార్టీలో ఉన్నవారికి సమాజంలో విలువ ఉంటుందన్నారు. చిన్నారి రెడ్‌షర్ట్ వాలంటీర్లు డివిజన్‌లో చేసిన మేడే ప్రదర్శన ఆకట్టుకుంది. ముందుగా సీపీఐ 7వ డివిజన్ కార్యదర్శి పూసర్ల లక్ష్మణరావు స్వాగతం పలికారు. 6వ డివిజన్ సహాయ కార్యదర్శి పందిరి నూకరాజు వందన సమర్పణ చేశారు. డివిజన్‌లలోని నాయకులు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అరుణపతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎస్.వీరాంజనేయరాజు, బి.శాంత, బద్దా మాణిక్యం, పూసర్ల శ్రీనివాసరావు, ఎస్.వరలక్ష్మి, కాళ్ల అప్పలరాజు, కందుకోతు కాంతమ్మ, జి.సింహాచలం, సీహెచ్.నానాజీ, దిబ్బిడి శివ, కె.సింహాచలం, కొరగంటి మోహన్, కత్తుల చిట్టిబాబు, వలపర్ల ప్రసాదరావు, పరసా రాజుబాబు, గుబ్బల శివ, ఎ.దేవి, గోపె బాబూరావు, బర్రె రాజులతో పాటు సీపీఐ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో పదునైన పోరాటాలకు పునరంకితులం కావాలి

-సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : మేడే స్ఫూర్తితో మరింత పదునైన పోరాటాలకు మనమంతా పునరంకితం కావాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. 137వ మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఇబ్రహీంపట్నం, గుంటుపల్లి, మైలవరం లలో జరిగిన మేడే ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, మేడే పుట్టుక ప్రాధాన్యత, ఆ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా మన దేశ రాష్ట్ర వ్యాప్తంగా సాగిన కార్యక్రమ ఉద్యమాలు, సాధించిన హక్కులు, విజయాలను వివరించారు. గుంటుపల్లి సెంటర్లో, ఇబ్రహీంపట్నం సీపీఐ కార్యాలయం వద్ద, పార్టీ పతాకాలను ఎగురవేయగా వివిధ ప్రజా సంఘాల జెండాలను దివ్యవదన, బి రాఘవరావు, బి వెంకటేశ్వరరావు, సిహెచ్ దుర్గ కోటేశ్వరరావు టీ.మధుసూదన్ రావు, ఎం.ఎల్లమందరావు, రాము, కన్నా వెంకటేశ్వరావు లు ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీనియర్ నాయకులు జీవి రత్నం, సీపీఐ మైలవరం నియోజకవర్గం కార్యదర్శి బుడ్డి రమేష్, పివి శివ, షేక్ సుభాని, జోజి, కృష్ణ, విజయ్, టి భాస్కరరావు, గోగినేని సాంబశివరావు, సయ్యద్ అలీ, ఎలమందయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు. కొండపల్లి కోటయ్య నగర్, అమెరికన్ హాస్పిటల్స్ సెంటర్, మూలపాడు, కోటికలపూడి తదితర గ్రామాలలో ఈ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఇబ్రహీంపట్నం నుండి మైలవరం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు.

చలసానినగర్ సీపీఐ 17, 18 డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో..

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కృష్ణలంక చలసాని నగర్‌లో సీపీఐ 17, 18 డివిజన్ కమిటీల ఆధ్వర్యర్యంలో సోమవారం మేడే దినోత్సవం ఘనంగా జరిగింది. సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు, సీపీఐ 17, 18 డివిజన్ కమిటీల ఇన్‌ఛార్జ్ సంగుల పేరయ్య అధ్యక్షతన ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో సిద్దెం కృష్టారెడ్డి భవన్ వద్ద వున్న పార్టీ పతాకాన్ని సీపీఐ 18వ డివిజన్ కార్యదర్శి అంబడిపూడి మోహన్‌కుమార్, 17వ డివిజన్ కార్యదర్శి సయ్యద్ సుభాని భగత్‌సింగ్ సెంటర్‌లోని పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చలసానినగర్ 17, 18 డివిజన్ల పురవీధిల్లో నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించి పార్టీ పతాకాలను ఎగురవేశారు. అఖిల భారత యువజన సమాఖ్య నగర నాయకులు పాశం ఆంజనేయులు ఎఐవైఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ సహాయ కార్యదర్శిలు కూరాకుల స్టాలిన్, గంగవరపు వెంకట కొండారెడ్డి, గుంజా క్రాంతికుమార్, పార్టీ స్థానిక సీనియర్ నాయకులు గుంజా గోపాలం, జల్ది చిన్నారావు, షేక్ బాబూలాల్, షేక్ నజీర్, మేడెబోయిన విజయరావు, వేముల శ్రీను, మహంకాళి జగన్నాధం, ఉస్తేల రాహేల్‌బాబు, కడెం సుబ్బయ్య, దారా మల్లేశ్వరరావు, సంగుల నాగబాబు, దేరంగుల రాజు, వేముల వెంకటేశ్వరరావు, చలసాని ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కార్యదర్శి గోసాల జోజి, గొట్టిముక్కల నాగేశ్వరరావు, యర్రా రాములు, చింతల శ్రీను, పార్టీ సభ్యులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చలసాని నగర్‌లో పప్పుల కోటేశ్వరరావు స్థూపం ఆవిష్కరణ

సీపీఐ నగర కౌన్సిల్ సభ్యులు, పార్టీకి విశేషంగా కృషి చేసిన పప్పుల కోటేశ్వరరావు స్థూపాన్ని చలసాని నగర్‌లోని 18వ డివిజన్‌లో సీఆర్ సెంటర్‌లో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు, సీపీఐ 17, 18 డివిజన్ కమిటీల ఇన్‌చార్జి సంగుల పేరయ్య సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి చేసిన కృషి, త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 18వ డివిజన్ కార్యదర్శి అంబడిపూటీ మోహన్‌కుమార్, సహాయ కార్యదర్శిలు కూరాకుల స్టాలిన్, గుంజా క్రాంతికుమార్, 18వ డివిజన్ కోశాదికారి పాశం ఆంజనేయులు, పార్టీ స్థానిక సీనియర్ నాయకులు జల్ది చిన్నారావు, 18వ డివిజన్ మహిళా సమాఖ్య అధ్యక్షులు సంగుల విజయకుమారి, 18వ డివిజన్ ఏఐటీయుసీ నాయకులు షేక్ నజీర్, ఏఐటీయుసీ మాజీ రాష్ట్ర నాయకులు గుంజా గోపాలం, 16వ డివిజన్ మాజీ కార్యదర్శి షేక్ బాబులాల్, బ్రాంచి కమిటీ సభ్యులు మేడెబోయిన విజయరావు, వేముల శ్రీను, కడెం సుబ్బయ్య, మహంకాళి జగన్నాధం, ఉస్తేల రాహేల్‌బాబు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై గళం విప్పేది కమ్యూనిస్టులు

విశాలాంధ్ర-విజయవాడ : ప్రజల సమస్యలపై గళం విప్పి వాటి పరిష్కారం కోసం చట్టసభలో చర్చించేది కమ్యూనిస్టులేనని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు అన్నారు. 37వ మే డే దినోత్సవ సందర్భంగా దాసరి భవన్ వద్ద సోమవారం నిర్వహించిన మేడే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమంలో 32 మంది అమరులయ్యారు. ఆ ఉద్యమానికి మద్దతునిస్తూ 54 మంది వామపక్ష ఎమ్మెల్యేలు రాజీనామా చేశారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో సాధించుకున్నటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నేటి జగన్మోహన్ రెడ్డి 3 లక్షల కోట్ల రూపాయలు విలువ గలిగినటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేస్తుంటే అధికార ప్రభుత్వాన్ని నిలదీయకుండా ప్రతిపక్ష పార్టీలు చూస్తా వున్నాయన్నారు. ఏ ఒక్క ఎమ్మెల్యే చట్టసభల్లో దీనిపై చర్చ చేయట్లేదని, చట్టసభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించటానికి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడటానికి కమ్యూనిస్టులు ఉంటేనే న్యాయం జరుగుతుందన్నారు. దేశంలో రాష్ట్రంలో, అభివృద్ధి నిర్ణయాల కై కమ్యూనిస్టులు చట్టసభలో ఉండాలని అందుకే రాబోయే ఎలక్షన్లలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం పెరిగే విధంగా కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపించాలని మేడే దినోత్సవ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముందుగా సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మేడే దినోత్సవాన్ని కార్మికులు, కర్షకులతో పాటు ప్రజలందరూ కులాలకి మతాలకతీతంగా ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. బానిసత్వం శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా చికాగో నగరంలో కార్మిక వర్గం 18 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ 8 గంటల పని విధానం కావాలని పోరాటాన్ని ప్రపంచానికి వెలుగునిచ్చి నటువంటి మేడే అని తెలిపారు. దేశంలో స్వాతంత్ర అనంతరం అనేక మంది ప్రధాన మంత్రులు ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి 8 గంటల పని దినాలతో పరిశ్రమల్లో కార్మిక హక్కులు కల్పించారని గుర్తు చేశారు. నేడు అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్నిటిని అమ్మటం వలన కార్మిక వర్గం తగ్గి, పని భారం, నిరుద్యోగం, పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ చేస్తున్న దశలోనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేస్తున్నారని మండి పడ్డారు. పభుత్వ రంగ సంస్థలను కాపాడేది కమ్యూనిస్టులేనని చెప్పారు. సీపీఐ రాష్ట్ర నాయకులు వై.చెంచయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి నగర పార్టీ సహాయ కార్యదర్శి లంక దుర్గారావు వందన సమర్పణ చేశారు. అలాగే పాతబస్తీ లెనిన్ భవన్ వద్ద పార్టీ సీనియర్ నాయకులు పల్లా సూర్యారావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గసభ్యులు కె.వి.భాస్కరరావు, పంచదార్ల దుర్గాంబ, నగర కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, తూనం వీరయ్య, ఈమని దాము, డి.సూరిబాబు, దుగ్గిరా సీతారావమ్మ, బుద్దే రాజా, సిపిఐ నాయకులు అంబడిపూడి మోహన్‌కుమార్, కంచర్ల నాగేశ్వరరావు, ఎస్.కె.సుభానీ, సి.హెచ్.వి.రమణ, మన్నం సుబ్బయ్య, కాళ్ళ చిన్నప్ప, దాసిన నారాయణరావు, పగిడికత్తుల రాము, తమ్మిన దుర్గ, చింతాడ పార్వతీ, దుర్గాసి రవణమ్మ, ఎస్.కె.నజీర్, ప్రత్తిపాటి రాజు, కె.ఆర్.ఆంజనేయులు, బి.ఝాన్సీలక్ష్మి, కంది ఆదినారాయణ, కొరగంజి దుర్గాంబ, పద్మావతి, కొట్టు విజయలక్ష్మి, ఎం.గుర్నాధం, రవికుమార్, భాషా, జోసఫ్, ఎ.సూరిబాబు, ఎస్.కె.అప్సర్ తదితరులు పాల్గొన్నారు. మేడే వేడుకలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ రంగాలకు చెందిన ఏరియాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కేఆర్.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బీసెంట్ రోడ్డు క్లాత్ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తుమ్మిడి బ్రదర్స్ నుండి లక్ష్మీ జనరల్ స్టోర్స్ బీసెంట్ రోడ్ వరకు ప్రదర్శన చేసి ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు చలసాని అజయ్ కుమార్, ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, ఎన్.శ్రీనివాసరెడ్డి, సిహెచ్.శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు. మొదటగా రాష్ట్ర ప్రజానాట్యమండలి కోశాధికారి ఆర్.పిచ్చయ్య విప్లవ గేయాలు ఆలపించారు. విజయవాడ టాక్సీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి పాత బస్టాండ్ సెంటర్, టాక్సీ స్టాండ్ పతాక ఆవిష్కరించారు. కంచర్ల నాగేశ్వరరావు, జల్ది చిన్నా ఆరంబాక, కనకారావు, ఎం.యు.రమణ పాల్గొన్నారు పాత గవర్నమెంట్ హాస్పిటల్ నందు జరిగిన కార్యక్రమంలో , ఎన్.శ్రీనివాస్ రెడ్డి, కొండ పాల్గొన్నారు. మెడికల్ కాంటాక్ట్ యూనియన్ నాయకురాలు సంధ్య పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా చెట్టు సెంటర్లోని ముఠా కార్మిక సంఘం పతాకాన్ని రాష్ట్ర ముఠా కార్మిక సంఘం అధ్యక్షులు మూలి సాంబశివరావు ఆవిష్కరించారు. ఎన్.శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్.శ్రీరామచంద్రమూర్తి, బాలయ్య, జల్యాది, డబ్బు కొట్టు, శ్రీను, రామిరెడ్డి పాల్గొన్నారు. కొత్త మెడికల్ హాస్పిటల్ వద్ద రామరాజు, కొడాలి శేషయ్య పాల్గొన్నారు. నెహ్రూ బస్ స్టాండ్ స్వీపర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ప్రతిష్ట జరిగింది. డి.జంఝానీ, మూలి సాంబశివరావు ఆవిష్కరించారు. కే.ఆర్.ఆంజనేయులు, కొండూరు యూనియన్ నాయకులు కృష్ణ, కాజా, పద్మ పాల్గొన్నారు. కృష్ణలంక రామమందిరం వద్ద బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గుర్రాల శీను, సువర్ణ రాజు, దాసరి సతీష్, ఎం.సతీష్, ఎర్ర దుర్గారావు పాల్గొన్నారు. 22వ డివిజన యలమంచిలి రామశేషయ్య భవన్ సీపీఐ ఆఫీస్ వద్ద డివిజన్ కార్యదర్శి ఎం.శివన్నారాయణ, బి.బాపిరాజు, జి.అజయ్, వెంకట్రావు, ఎం.వి.రమణ, బి.సుబ్బారెడ్డి, కే.కొండ, ఆర్.విజయ్, పి.బాబు, ఆర్.శ్రీను, ఎం.వెంకటరెడ్డి, ముజాహిద్దీన్, రఫీ పాల్గొన్నారు లోటస్ సెంటర్ 32వ డివిజన్ నందు ఏఐటీయూసీ పతాకాన్ని నగర ఏఐటియుసి అధ్యక్షులు కే.ఆర్.ఆంజనేయులు ప్రతిష్టించారు. డీ.బీ.కే.రావు, పి.రాజు, సీతారామమ్మ ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. సీతమ్మ వారి పాదాల వద్ద కొత్తిమీర ముఠా కార్మికులు మేడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెండాను ముఠా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూలి సాంబశివరావు జెండా ఆవిష్కరించారు. ఎం.శ్రీనివాస్ రెడ్డి, కొండ, చంటి పాల్గొన్నారు.

విజయవాడ బిల్డింగ్ & కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్) : విజయవాడ నగరంలో పలు సెంటర్స్‌లో భవన నిర్మాణ రంగ కార్మికులు మే డే సందర్భంగా అరుణ పతాకాలను ఎగురవేసినారు. ముందుగా హనుమాన్ పేటలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ పతాకాన్ని డిప్యూటీ జనరల్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.వి.రమణ ఆవిష్కరించారు. సమరంగ్‌చౌక్ సెంటర్, రమణయ్య కూల్డ్రింక్ షాప్ సెంటర్లో యూనియన్ సహాయ కార్యదర్శి శీలం సోమేశ్వరరావు, కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్, చిట్టినగర్ కలరా హాస్పిటల్ సెంటర్‌లో రెడపొంగు ప్రభుదాసు, బుర్ర శివ, కృష్ణలంక సెంటర్‌లో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, సింగ్‌నగర్‌లో, ప్రకాష్ నగర్ సెంటర్లో కె.మల్యాద్రి, చిన్న లక్ష్మయ్య యూనియన్ జెండాలను ఎగుర వేసారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రమణ, నాని, వెన్ని పద్మనాభం, గుర్రాల శ్రీనివాసరావు, పీసా నాగేశ్వరరావు పాల్గొన్నారు. సి.హెచ్.వి.రమణ మేడే విశిష్టతను వివరించారు. ఆటో కార్మికులు, బిల్డింగ్ వర్కర్స్, వర్తక సంఘాలు, హమాలీలు ఇలా అనేక రంగాలకు చెందిన కార్మకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 35వ డివిజన్ పెజ్జోని పేటలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి పొలిమేర తాతారావు, స్థానిక నాయకులు దుర్గమ్మ, లక్ష్మి, బాబు, సంజీవరావు, బబ్లూ, యేసు, తదితరులు పాల్గొన్నారు. 53, 37 డివిజన్‌లలో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కొరగంజి దుర్గమ్మ, డివిజన్ కార్యదర్శి బియ్యపు కృష్టారావు, 37వ డివిజన్ కార్యదర్శి చారాకుల శ్రీనివాసరావు, స్థానిక నాయకులు బి. ఝాన్సీలక్ష్మి, కొట్టు విజయలక్ష్మి, పొట్నూరు చిన్న, మస్తాన్ వలి, సీహెచ్.శ్రీరామ్‌మూర్తి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. 61వ డివిజన్ వాంబేకాలనీ జరిగిన కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు చలసాని అజయ్‌కుమార, శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కార్యదర్శి కళ్లేపల్లి శైలజ. 61వ డివిజన్ కార్యదర్శి కె.రామరాజు, రైల్వే ప్రసాద్, వెంకట్రావ్, అన్నయ్య, అప్పారావు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలవేంద్రాన్ని ప్రారంభించారు. 47వ డివిజన్‌లో ఎస్.కె.నజీర్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. గుణదల ఈఎస్ఐ హాస్పటల్ వద్ద జరిగిన కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు రాజు పతాకాన్ని ఆవిష్కరించారు. మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు కొడాలి శేషయ్య, బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రావెల నల్లయ్య, తదితరులుపాల్గొన్నారు. కొత్త గవర్నమెంట్ హాస్పటల్ వద్ద జరిగిన కార్యక్రమంలో సిద్దార్థ ప్రభుత్వ వైద్యకళాశ్యాల ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు జి.జగన్‌మోహన్‌రావు, కె.లక్ష్మణ, ఎస్.వెంకటేశ్వరరావు, సీహెచ్.భాస్కరావు, యూనియన్ కార్యదర్శి యు.వి.రామరాజు తదితరులు పాల్గొన్నారు. పటమట ఏరియాలోని పలు ప్రాంతాల్లో జరిగిన జండా ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు పాల్గొని మేడే విశిష్టత తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు దోనేపూడి సూరిబాబు, 9 14 డివిజన్ కార్యదర్శి లంక ప్రసాద్, సీనియర్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ఆకుల దుర్గాప్రసాద్, సిద్దయ్య ఎస్ రాము, పి కనకారావు ,సిహెచ్ సాయి, పి ఏసు, శీలం బుజ్జి, సోమినాయుడు, ఏ నాగబాబు, కె ఆదినారాయణ, ఎస్ సత్య ,తదితరులు పాల్గొన్నారు. 34వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు బుట్టి రాయప్ప అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాటుమాల జోసఫ్,కాళ్ల ప్రకాశరావు, సీహెచ్.మారయ్య, దొడ్డా కుమార్, సీహెచ్ వెలంగణమ్మ, బుట్టి లత, కాళ్ల చిన్నప్ప, కాళ్ల విజయ్, బండి యేహేను, సీహెచ్.ప్రణయ్, కాళ్ల థామస్, కాళ్ల కోమల్, కాళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు. పాత 6వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఇజ్జాడ లక్ష్మి ఎర్రజెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎల్సీ రాము, గసిరెడ్డి మణికుమారి, గురివెందల అసిరినాయుడు, నాజాని పాపినాయుడు, నాజాని రాజారావు, డివిజన్ కార్యదర్శి పడాల కనకారావు, అంలాని అసిరి నాయుడు, ముద్దాడ అప్పారావు, భాగ్యలక్ష్మి, కాసుల పద్మావతి, విజయకుమారి, శ్రీదేవి, జయమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు. 58వ డివిజన్ సింగ్‌నగర్ హోచ్‌మెన్ భవన్‌లో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు. 24వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో శాఖా కార్యదర్శి ముగడ కరుణాకర్ పతాకాన్ని ఆవిష్కరించారు. 24వ డివిజన్ ఇన్‌చార్జ్ అప్పురబోతు రాము, పడాల నాగేశ్వరరావు, రమణ, ముగడ కనకారావు, వెంకన్న, వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు. 36వ డివిజన్ ఊర్వశీ సెంటర్‌లో అరుణపతాకాన్ని సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం చిన్న, పడాల రామచంద్రరావు, మందాడి రామకృష్ణ, జికుమార్, గజ్జల శ్రీను, జే.భాస్కర్, మందాడి సామ్రాజ్యం, సక్కుబాయి, సత్యవతి, సురా రాము, సురా ధనలక్ష్మి పాల్గొన్నారు. విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ రూరల్ మండల కార్యదర్శి ఉప్పే నరసింహారావు, గ్రామ కార్యదర్శి ఇస్లావతు సాంబయ్య, నాయకులు భూక్యా రాయప్ప, ఇస్లావతు దుర్గారావు, ఇస్లావతు నాగులు, బదూరు కొండ, జాటావతు కుమారి, లావూరి తిరుపతమ్మ, ఇస్లావతు లాల్ సింగ్, సాంబయ్య, అశ్వధామ, బొంతా వంశీ, నవూటూరి రవి, అజ్మీరా బాలాజీ, భూక్యా గోపి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో...

కార్మిక చట్టాల సవరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య ఆరోపించారు. సీపీఐ అనుబంధ సంఘాలు ఏఐటీయుసీ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, నవ్యాంధ్ర టూ వీలర్ మెకానిక్ వర్కర్స్ అసోసియేషన్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆయా కార్మిక సంఘాల నాయకులు ఎర్ర జెండాలను ఎగురవేశారు. స్థానిక సుంకర వీరభద్రరావు భవన్, చీరాల సెంటర్, కృష్ణా థియేటర్ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో,బోసుబొమ్మ సెంటర్లలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య, నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి ఉమర్ వలీ, బొమ్మదేవర రవిచంద్ర, ఎంవీకే రావు, పర్వతం శ్రీనివాసరావులు పతాకాన్ని ఆవిష్కరించారు. పెద్దవరం,. వామకుంట్లలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, ఎస్ కే నాగుల్ మీరా (కార్పెంటర్)లు జెండా ఆవిష్కరించారు. నల్ల చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజ్యాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొత్తపల్లి సుందరరావు, నృశింహాద్రి వనమాలి, ఉదయ్, అశోక్, ముత్తయ్య, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలులో...

పెనుగంచిప్రోలు సీపీఐ ఆధ్వర్యంలో మే డే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సీపీఐ సీనియర్ నాయకులు వలంకొండ బ్రాహ్మం పాల్గొన్నారు. సీపీఐ మండల కార్యాలయం వద్ద మండల కార్యదర్శి కనకపూడి బాబురావు అరుణ పతకాన్ని ఎగురవేశారు. బోళ్ల గోపయ్య. స్మారక స్తూపంపై సీపీఐ పెనుగంచిప్రోలు గ్రామ కార్యదర్శి చాట్ల లక్ష్మీయ్య, జెండాను ఎగురవేసిఅమరవీరులకు జోహార్లు అర్పించిన్నారు. మాజీ ఎంపీపీ, సీపీఐ నాయకులు పొన్నం నరసింహారావు, చల్లాల శివాజీ (సిద్దాంతి), సీపీఐ మండల నాయకులు గడ్డం శ్రీనివాసరావు, చాగంటి రామకృష్ణ, ఏఐటీయూసీ నాయకులు జిల్లేపల్లి. జిన్నా, జక్కులూరి వెంకటేశ్వర్లు, కట్టా ప్రభాకరరావు, కటారపు కన్నయ్య, లింగయ్య పాల్గొన్నారు.

ఏ.కొండూరులో..

ఎన్నో ఏండ్లు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకోవాలంటే కేంద్రంలో నరేంద్ర మోడీని గద్దెదించాలని సీపీఐ ఎ కొండూరు మండల పార్టీ కార్యదర్శి మేకల డేవిడ్ కార్మిక సోదరులకు పిలుపు నిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలోని జగదల్వార్. టు. ఇబ్రహీంపట్నం జాతీయ రహదారి (30)పై చీమలపాడు మెయిన్ సెంటర్ అమరవీరుల స్మారక స్తూపంవద్ద నాయకులు ఎస్ కె. కరీముల్లా అరుణపతాకాన్ని ఆవిష్కరించగా గొల్లమందల మెయిన్ సెంటర్లొ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ జండా ఎగురవేశారు. సీపీఐ నాయకులు పంబి మోహనరావు, ఆర్ఎంపి సుబ్బారావు, ఎస్ కె హుస్సేన్బాబు, రిక్షా బాబు. కె. రత్నారావు. టీ సంగీతరావు పాల్గొన్నారు.

గంపలగూడెంలో...

మండలం బిల్డింగ్ వర్కర్ యూనియన్ ఏఐటీయూసీ ఊటుకూరు శాఖ ఆధ్వర్యంలో ఊటుకూరు బస్టాండ్ సెంటర్లో 137 వ మేడే జెండాను ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి షేక్ ఉమ్మరవల్లి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుంత వెంకటేశ్వరరావు ఖమ్మం కొండ శంకర్రావు పిచ్చియా నాగుల్ మీరా నాగరాజు కృష్ణయ్య భవన నిర్మాణ కార్మికుల పాల్గొని ఉన్నారు.

కంచికచర్లలో...

నూతన సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన తర్వాత క్రమంగా కార్మికులు సాధించుకున్న హక్కులు ఒక్కొక్కటిగా హరించకు పోతున్నాయని పంచాయతీరాజ్, అర్డబ్ల్యు ఎస్, సిపిడబ్ల్యుఎస్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహారావు పేర్కొన్నారు. సోమవారం కంచికచర్లలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్మిక నాయకులు ఎస్ ప్రసాద్, ఆర్ రామకృష్ణ, కె ఎలమంద, సిహెచ్ థామస్, ఎస్ బాబురావు, పి సువర్ణ కుమార్, పి నాని, డి వెంకయ్య, ఎం నాని తిరునగరి రామారావు షేక్ అక్తర్ పాల్గొన్నారు.

నందిగామలో...

భారత కమ్యూనిస్టు పార్టీ నందిగామ 137 వ వేడుకలలో భాగంగా స్థానిక సి ఆర్ భవన్ ముందున్న కామ్రేడ్ సూర్యదేవర నాగేశ్వరరావు విగ్రహానికి సిపిఐ సీనియర్ నాయకులు పూలమాల వేయగా ఏఐటీయూసీ నాయకులు షేక్ మౌలాలి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు ఏఐటీయూసీ నాయకులు షేక్ మౌలాలి మాట్లాడుతూ ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులందరూ మేడే దినోత్సవాన్ని పండుగ లా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు బలసు పా టీ రాంబాబు నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్ట చామంతి మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య ఏఐవై ఎఫ్ నాయకులు నాగరాజు, ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో...

విస్సన్నపేటలో కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని, పలు కూడళ్లలో అరుణపతాకాలను ఆవిష్కరించారు. విస్సన్నపేటలో ఏఐటీయూసీ, రైతుసంఘం, మహిళాసమాఖ్య, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో కార్మికులు పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి ఆరంభించి, అంబేద్కర్ సెంటర్, లక్ష్మీటాకీస్ సెంటర్ మీదుగా ఏఐటీయూసీ భవనం వరకు ఈ ప్రదర్శన కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు కార్మిక దినోత్సవ ప్రాధాన్యత, మేడే దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు వేగి వెంకటేశ్వరరావు, మేకల కుమారి, పతకమూడి నాగేశ్వరరావు, పితాని నాగేశ్వరరావు, నందికోళ్ల రాజేష్, నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు సిఐటీయూ ఆధ్వర్యంలో ఆటోస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు కార్మికులు మరో ప్రదర్శన నిర్వహించగా, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు వి.నాగరాజు, జ్ఞానరత్నం, సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో జిల్లా కార్యదర్శి డి.హరినాథ్, పలువురు ఐలా నేతలు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

చింతల రాఘవ రాణి, W/o. రమేష్ బాబు విక్రయ ఒరిజనల్ దస్తావేజు నెం.13236 / 1991 రు గల దస్తావేజు ది. 02.04.2023 న జిరాక్స్ కొరకు అయ్యప్పనగర్‌లో మా ఇంటి నుండి అయ్యప్పనగర్ సెంటర్ ఆర్చి వద్దకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయ ప్రార్థన.

సెల్:9246478009

NOTICE
IN THE COURT OF II SPECIAL MAGISTRATE AT VIJAYAWADA
CC : 149/2017

Between :
M/s. Advanced Aqua Bio Technologies, Rep.by Its Dy. General Manager & Power of Attorney Holder, K.Hanumantha Rao. **- Petitioner/Complainant**
and
Tammineni Narasimha Rao - Accused

To,
Tammineni Narasimha Rao
S/o. Satyam, Hindu Aged about 40 Years, residing at D.No: 1-151, Ravuri Somaiah Nagar, Tangutur, Prakasam Dt- 523274.

The above-named Complainant filed the above complaint against you **U/s.138** of N.I.Act and the warrant is pending against you. The said case was posted to **22.05.2023** for your appearance. you have to attend **at 10.30 AM** on that day before the above said Hon'ble Court in-person or through Advocate, falling which next step will be ordered.

(By ORDER OF THE COURT)
KILARU JAYARAM,
ADVOCATE,
SREE NILAYAM
Punnammathota, Labbipet,
Vijayawada - 520010.

NOTICE
IN THE COURT OF II SPECIAL MAGISTRATE AT VIJAYAWADA
CC : 150/2017

Between :
M/s. Advanced Aqua Bio Technologies, Rep.by Its Dy. General Manager & Power of Attorney Holder, K.Hanumantha Rao. **- Petitioner/Complainant**
and
Nukkala Srinivas - Accused

To,
Nukkala Srinivas S/o. Nageswara Rao, Hindu Aged about 42 Years, residing at C/o. Koyye Moshen Raju, H.No: 11-3-5, Baduguvari Street, Dr.B.R. Ambedkar Community Hall back side, Gunupudi, Taderu Road, Bhimavaram-534201, West Godavari Dt.

The above-named Complainant filed the above complaint against you **U/s.138** of N.I.Act and the warrant is pending against you. The said case was posted to **22.05.2023** for your appearance. you have to attend **at 10.30 AM** on that day before the above said Hon'ble Court in-person or through Advocate, falling which next step will be ordered.

(By ORDER OF THE COURT)
KILARU JAYARAM,
ADVOCATE,
SREE NILAYAM
Punnammathota, Labbipet,
Vijayawada - 520010.

దస్తావేజులు పోయినవి

నాక్లయింటు తెలంగాణ రాష్ట్రము, ఫ్లాటు నెం.506, బి-బ్లాకు, రోడ్డు నెం.10, టి.వి.యస్ లేక్‌వ్యూ అపార్టుమెంటు, పంచవటి కాలనీ, మానికొండ, రంగారెడ్డి జిల్లా వాస్తవ్యులు గొట్టిముక్కల (లేటు)సత్యన్నారాయణ గారి కుమారుడు గొట్టిముక్కల రాంప్రసాద్ గారి సంజాయిషీతో యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు ఈ దిగువ ఉదహరించిన దస్తావేజులు మూడు తీసుకుని ది.23-04-2023వ తేదీన ఉ॥గం॥10-00ని॥లకు ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం(మం), గుంటుపల్లిలో నివాసం ఉంటున్న వారి బావమరిది కాకుమాను శ్రీనాథ్, సూర్య టవర్స్, వేణుగోపాలస్వామి టెంపుల్‌కి వచ్చి వారితో మాట్లాడి మరల వారి సోదరులు జూపూడి గ్రామంలో ఉంటున్న చింతల రామమోహన్ రావు గారితో మాట్లాడేందుకు గుంటుపల్లి నుంచి జూపూడి గ్రామమునకు బైకుపై బయలుదేరినారు.మార్గమధ్యం లో ఇబ్రహీంపట్నం సెంటర్ బస్ స్టాప్ వద్ద జిరాక్స్ తీయించు నిమిత్తం ఆగి చూసుకొనగా తనతోపాటు కవర్లో ఉన్న 3 ఒరిజినల్ దస్తావేజులు (టైటిల్ డీడ్స్)1.డాక్యుమెంటు నెం.8296/1985, ఎస్.ఆర్.ఓ/గుంటూరు, 2.డాక్యుమెంట్ నెం.9656/1987, ఎస్.ఆర్.ఓ/గుంటూరు, 3.డాక్యుమెంటు నెం.1493/2004, ఎస్.ఆర్.ఓ/దేవెళ్ళ-1501 దస్తావేజులు ఉన్న కవరుపోయినది. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో ఎంత వెతికినా కనిపించలేదు. ఈ దస్తావేజులకు సంబంధించిన ఆస్తులు నాక్లయింటు కొనుగోలు చేసి హక్కుభుక్తములతో ఉన్న స్థిరాస్థులు. ఎవరికి ఎటువంటి హక్కులు లేవు. కనుక పైన ఉదహరించిన ఒరిజినల్ దస్తావేజులు ఎవరికి అయినా కనిపించినచో నాకు గాని, నాక్లయింటుకు గాని తెచ్చి ఇవ్వగలరు. ఈ దస్తావేజులు ఉపయో గించి ఎవరైనా క్రయ విక్రయాలు జరిపితే అవిచెల్లనేరవు. శిక్షారులు. నాక్లయింటు తీసుకొనే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులవుతారు.

T. VEERA SEKHAR, Advocate.
Flat No. 103, Sai Vyshanvi Towers, Near Army Hospital, Syamala Nagar, Guntur -522006 Cell No 9985650495

స్పందన సమస్యలకు పరిష్కారం చూపండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అర్జీదారులు సంతృప్తి చేందేలా సమస్యలను పరిశీలించి తక్షణ పరిష్కార మార్గానికి చర్యలు తీసుకున్నప్పుడే స్పందనకు సార్థకత చేకూరుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీదారుడు స్పందనపై పెట్టుకున్న నమ్మకాన్ని నేరవేర్చాలనే లక్ష్యంతో స్పందన ఆర్జీలను స్వీకరించడంలో తీసుకువచ్చిన నూతన ఒరవడితో సమస్యలకు జిల్లా స్థాయి అధికారులే పరిష్కార మార్గం చూపాలనదే ప్రధాన లక్ష్యమన్నారు. ఆర్జీదారుడు నుండి స్వీకరించిన ఆర్జీ సమస్యను పూర్తిగా అర్థం చేసుకుని ఆర్జీదారుని సమక్షంలో సంబంధిత అధికారులతో నేరుగా సంప్రదించి పరిష్కార మార్గాన్ని కనుగొని పరిష్కరించడం ద్వారా పారదర్శకంగా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి వ్యయప్రయాసాలతో స్పందనలో సమస్య పరిష్కారం కోసం వచ్చే ఆర్జీదారుడి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని, ఆర్జీలు ఏ స్థాయిలోను తిరిగి నమోదు కాకుడదన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, 1902 కాల్ సెంటర్, స్పందన మొబైల్ యాప్, వెబ్ అప్లికేషన్ ద్వారా నమోదయ్యే అర్జీల పరిష్కారంపై సంబంధిత శాఖల అధికారులు దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. సమాచార పౌర సంబంధాల శాఖ రూపొందించి పంపిణీ చేసిన జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ 2023-2024ను జిల్లా స్థాయి అధికారుల కార్యాలయంలో ప్రదర్శించేలా చర్యలు తీసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏఏ మాసంలో ఏ పథకాలు అమలు చేస్తున్నది ప్రజలకు వివరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ స్పందనలో 54 అర్జీలు నమోదయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీ డాక్టర్ పీ.సంపత్ కుమార్, డీఆర్వో కే.మోహన్‌కుమార్ డీఆర్డీఏ పీడీ కే.శ్రీనివాస్, డీఎస్వో పీ.కోమలిపద్మ, డ్వామా పీడీ జే.సునీత, ఐసీడీఎస్ పీడీ జీ.ఉమాదేవి, డీఎంహెచ్వో డాక్టర్ ఎం.సుహాసిని, హౌసింగ్ పీడీ రజినీకుమారి, పశుసంర్థక శాఖ జేడీ కే.విద్యాసాగర్, జిల్లా సర్వే అధికారి కే.సూర్యారావు, డీసీవో సీహెచ్.శైలజ, సచివాలయ ప్రత్యేక అధికారి కే.అనురాధ, ఉద్యాన శాఖ జిల్లా అధికారి బాలాజీ కుమార్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎస్.నాగమణమ్మ పాల్గొన్నారు.

అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర-విజయవాడ (కార్పొరేషన్) : అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా సమస్యలకు పరిష్కారం చూపాలని నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. స్థానిక నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మేయర్, కమిషనర్ సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి అర్జిలను స్వీకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థ కల్పిస్తున్న మౌలిక సదుపాయాల్లోత వారు ఎదుర్కొను ఇబ్బందుల పరిష్కారానికి అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. గతవారం వచ్చిన సమస్యల పరిష్కారంపై కమిషనర్ అధికారులతో సమీక్షించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా త్రాగునీటి సరఫరా, డ్రెయినేజీ సమస్యలు ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ నెల 9న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై ఇప్పటికీ తమ అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు తమ సమస్యలను 1902 కాల్ సెంటర్‌కు తెలిపితే వెంటనే పరిష్కరిస్తామన్నారు. స్పందన కార్యక్రమంలో ప్రధానంగా ఇంజనీరింగ్ విభాగం-5, పట్టణ ప్రణాళిక-3, రెవిన్యూ-1, యూసీడీ పీవో-1 విభాగాలకు సంబందించిన అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.రత్నావళి, సిటీ ప్లానర్ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ డీ.వెంకటలక్ష్మి, యూసీడీ పీవో శకుంతల, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవిచంద్, ఏడీహెచ్ శ్రీనివాసు, మేనేజర్ బి.శ్రీనివాస్‌రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా జైన్ శాసన్ స్థాపనా దివాస్

శాస్త్రోక్తంగా ధ్వజ వందన కార్యక్రమం.. పాతబస్తీలో జైనులు శోభాయాత్ర

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ప్రపంచానికి జైన ధర్మం ఆదర్శప్రాయమైనదని ప్రముఖ జైన గురువు ఖత్తర్ గచ్ఛాధిపతి ఆచార్య జిన్‌మణిప్రభ సుర్జీ అన్నారు. శ్రీ సంభవన్నాద్ జైన్ శ్వేతాంబర్ మూర్తిపూజక్ సంఘ్ ఆధ్వర్యంలో జైన్ శాసన్ స్థాపనా దివాస్ కార్యక్రమాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. జైన మతం ఆరంభమైన రోజును పురస్కరించుకొని పాతబస్తీలోని జైన ఆలయాల్లో జైన ధ్వజ వందనంతో పాటుగా పలు విశేష కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మార్వాడీ గుడి వీధిలోని ఆరాధనా భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జైన గురువు ఆచార్య జిన్‌మణిప్రభ సూర్జీ ప్రసంగించారు. సమాజంలో శాంతి, సౌఖ్యాలు విరజిల్లాలని జైనం బోధిస్తుందన్నారు. పరమత సహనం, తోటి జీవులపైనా ప్రేమను కలిగి ఉండాలని, గాలిలో ఉండే జీవరాశులకు సైతం హాని చేయవద్దని జైనం చెబుతుందన్నారు. అటువంటి జైన ధర్మాన్ని అందరూ ఆచరించతగ్గదన్నారు. ప్రపంచంలో ప్రతి ఒక్కరూ చక్కని శాంతితో జీవించాలని ఆయన ప్రబోధించారు. ముఖ్యంగా సమాజంలో ఎటువంటి చెడు ఆలోచనలకు తావులేని జీవితాలను గడపాలని సూచించారు. మహావీరుని కైవల్య తిథిని పురస్కరించుకొని ఆలయాల్లో గురూజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత జైన శాసన్ స్థాపనా దివాస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువులు ఆధ్వర్యంలో ధ్వజ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్ బోడోతరియా, పన్నాలాల్‌జైన్‌లు వేదుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జైన ఆచార, సంప్రదాయాలను కొనసాగించే వారు భగవత్ కృపను పొందుతారన్నారు. సాయంత్రం జరిగిన ప్రవచన కార్యక్రమంలో జైన గురువు మునిరాజ్ అభినందన్‌సాగర్ విజయజీ అనుగ్రహభాషణ చేశారు.

జైనగురువుకు ఘన స్వాగతం :

నగరానికి విచ్చేసిన ప్రముఖ జైన గురువు ఆచార్య జిన్‌మణిప్రభ సూర్జీకు సోమవారం ఉదయం నగరంలోని జైన సంఘాలు ఘనంగా స్వాగతం పలికాయి. ఆచార్య జిన్‌మణిప్రభ సూర్జీ తన శిష్యులతో కలిసి నగరానికి విచ్చేశారు. ఆయన పాతబస్తీలోని వట్టూరి వారి వీధిలో ఉన్న నూతన జైన ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి జైనులు శోభాయాత్రగా గురు,శిష్యులను తీసుకొని మార్వాడీ గుడి వీధిలోని పాత ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జైనులు వారివారి మత ఆచారాలను అనుసరించి స్వాగతం పలికారు. సుబ్బరామయ్య వీధి, కేటీరోడ్డు, సామారంగంచౌక్, ఐరన్ సెంటర్, శివాలయం వీధి తదితర ప్రాంతాల మీదుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సంఘ్ అధికార ప్రతినిధి ప్రవీణ్ రాంకా మాట్లాడుతూ వైశాఖ శుద్ద దశమి రోజున మహావీర్‌భగవాన్ కైవల్యం చెందారన్నారు. ఆ మరుసటి రోజున 2579 సంవత్సరాల క్రితం జైన ధర్మాన్ని స్థాపించారన్నారు. దానిని జైన్ శాసన్ స్థాపనా దివాస్‌గా పిలుస్తారన్నారు. దానితో పాటుగా మహావీర్ భగవాన్ కైవల్య తిథి తదితర కార్యక్రమాలను పురస్కరించుకొని రెండు రోజుల పాటు తమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక వేదుకలను నిర్వహిస్తున్నామన్నారు. ఆరాధనా భవన్‌లో జరిగిన పలు ప్రత్యేక కార్యక్రమాల్లో జైనులు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమాలను సంస్థ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ బోడోతరియా, ప్రధాన కార్యదర్శి పన్నాలాల్ జైన్‌లతో పాటుగా ఉపాధ్యక్షులు అశోక్ జైన్, జయంతిలాల్ జైన్, సహాయక కార్యదర్శి భోగిలాల్ జైన్, కోశాధికారి దుంగరమల్ జైన్, సహా కోశాధికారి రాహుల్ జైన్ తదితరులు పర్యవేక్షించారు.

వైభవంగా పద్మావతి శ్రీనివాసుల కల్యాణం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం ప్రాంగణంలో సోమవారం శ్రీ పద్మావతి శ్రీనివాసుల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు ఆధ్వర్యంలో గత నెల 27 నుండి సహస్ర చండీ యాగ పూర్వక మహా కుంభాభిషేక మహెూత్సవం జరుగుతున్న దరిమిలా శక్తి పీఠం ప్రాంగణంలో జరుగుతున్న ఈ వేదుకలను వేలాదిమంది భక్తులు తిలకించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణతో ఆ ప్రాంగణం మార్మోగింది. ఓ పక్కన ప్రధాన యాగ శాల్లో 80 మంది ఋక్విత్తుల మంత్రాలు ,మరోవైపు మరో యగశాలల్లో కుంకుమార్చన పూజలు వెరసి ఆప్రాంతమంతా ఆధ్యాత్మిక చింతన చోటుచేసుకుంది. పూజాధికాలు పూర్తియ్యాక వేలాదిమందికి అన్నదానం నిర్వహించారు.

అమ్మవారిని దర్శించుకొన్న క్రైం ఏడీసీపీ వెంకట రత్నం

చండీ యాగం నాలుగోరోజు అమ్మవారిని పలువురు ప్రముఖులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. విజయవాడ నగర ఏ డి సి పి క్రైం వెంకట రత్నం, సోమవారం ఉదయం అమ్మవారి ని దర్శించుకోగా పీఠాధిపతులు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అలాగే వెంకట రత్నం,కుటుంబ సభ్యుల గోత్ర నామాలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. శ్రీశైలంకి చెందిన వాసవీ సత్ర సముదాయాల అధ్యక్షులు దేవక వెంకటేశ్వర్లు,కమిటీ సభ్యులు సూర్య వేణు గోపాలకృష్ణ శ్రేష్ఠి కరుమారి అమ్మన్ దర్శనానికి రాగ ఆధ్యాత్మక ప్రముఖులు కొండూరు సుందరి వారికి స్వాగతం పలికారు. వారు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు అశీర్వచనం పలికారు.

సింగ్‌నగర ఎక్సెల్ ప్లాంట్‌ను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేసన్ : సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌లతో నిర్వహిస్తోన్న పనుల పురోగతిని కమిషనర్ సోమవారం పరిశీలించారు. ప్లాంట్ ఆవరణలో ఉన్న ట్రీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, టౌన్ ప్లానింగ్ సెక్షన్ స్క్రాప్, స్క్రాప్ ప్లేసింగ్ యూనిట్, ఆఫీసు బిల్డింగ్, మాట్రెస్స్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, వెహికల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంట్ ఆవరణలోని డ్రెయినేజిని యుద్ద ప్రాతిపదిక చర్యలు చేపట్టి వర్షం నీటిని డ్రెయిన్‌లకు మళ్ళించాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల మోటార్లు ఏర్పాటు చేసి ఎక్కడ వర్షం నీరు నిల్వాలు లేకుండా చూడాలని సూచించారు. నగరంలోని మేజర్ అవుట్ ఫాల్ డ్రెయిన్లలో వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించి డ్రెయిన్స్ ద్వారా వర్షపు నీరు సక్రమంగా ప్రవహించేలా చూడాలని ప్రజా ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశించారు. అనంతరం కీత్ వాకింగ్ ఫ్లోర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన 35 టన్నుల సామర్థ్యం కలిగిన టిప్పర్‌ను డెమో కోసం తెచ్చిన వెహికల్‌ను పరిశీలించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్ కేవీ.సత్యవతి, ఈఈ సత్యనారాయణరావు, ఏడీహెచ్ శ్రీనివాసు, ఎస్ఇ నరసింహమూర్తి, శానిటరీ ఇనస్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జెఈఈ మెయిన్స్ లో ఇద్దరు ఆకాష్ బైజూస్ విద్యార్థులకు 99 పైగా పర్సెంటైల్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: నగరంలోని ఇద్దరు ఆకాష్ బైజూస్ ఇటీవల జరిగిన జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) 2023 మెయిన్ లో 99 పర్సంటైల్, ఆపైన సాధించారు. ఈ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ సంస్థ ఇటీవల వెల్లడించింది. రామాంజనేయులు కొఠారి 99.28 పర్సంటైల్ సాధించగా దినేష్ కుమార్ రెడ్డి గుంతాక 99.25 పర్సంటైల్ సాధించి తల్లిదండ్రులతో పాటుగా ఇనిస్టిట్యూట్ కు గర్వకారణంగా నిలిచారు. విద్యార్థులను అభినందించిన ఆకాష్ బైజూస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అభిషేక్ మహేశ్వరి మాట్లాడుతూ "పర్సంటైల్ టాపర్ గా వీరు సాధించిన విజయం వారు పడిన కష్టం, అంకితభావం, వారి తల్లిదండ్రులు అందించిన మద్దతు గురించి ఎంతో వెల్లడిస్తుంది. భవిష్యత్తులో మరిన్ని విజయాలను వారు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం" అని అన్నారు.

జేఈఈ అడ్వాన్స్ డ్ కు అర్హత సాధించిన అన్ అకాడమీ విద్యార్థులు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: జేఈఈ పరీక్ష ఫలితాలలో అన్ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు అర్హత సాధించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ అకాడమీలో ఆన్ లైన్ ద్వారా శిక్షణ పాఠాలు నేర్చుకున్న దాదాపు 1000 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్, పరీక్షల్లో టాప్ ర్యాంకులు సాధించారు. తద్వారా అడ్వాన్స్ డ్ పరీక్షకు అర్హత సాధించారు.

జగనాసుర దుష్ట పాలనకు అంతం పలకాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : జగనాసుర దుష్ట పరిపాలనకు అంతం పలకాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్(రాజా) పిలుపు నిచ్చారు. సోమవారం టి.డి.పి కార్యాలయంలో జగనాసుర అవినీతి నేర రాక్షసుని చిత్రపటాలను చేతబట్టి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలకు నిరసనగా ఆ కరపత్రాలను చించివేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బచ్చు రఘునాథ్, ఎస్.సి సెల్ నాయకులు ఆదినారాయణ, బి.సి నాయకులు మోగావత్తు గోపి, చెన్నుబాబురావు, చెన్ను గాంధీ, మండలి రామారావులతో పాటు పెద్ద ఎత్తున టి.డి.పి నేతలు పాల్గోన్నారు.

దివిసీమలో ఘనంగా మే డే వేడుకలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమలో ప్రపంచ కార్మికుల పండుగను పురస్కరించుకుని అరుణ పతాకం రెపరెపలాడింది. సోమవారం ప్రపంచ కార్మికుల పండుగ మే డే ని పురస్కరించుకుని భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో టీడీపీ కళ్యాణ మండపం సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ పాల్గోని అరుణ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. వంతెన సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మండలి వెంకట్రామ్(రాజా) పాల్గోని అరుణ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ గొరుముచ్చు ఉమా అరుణ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. కార్మికుల కష్టాలను తొలగించేందుకు ఎంతో మంది కష్టపడ్డారని, నేడు మే డే వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకం అని అన్నారు. మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని ఆటో కార్మికుల కుటుంబం కోసం నిరంతరం శ్రమిస్తూ ఉంటారని, వారు ముఖ్యంగా తమ భద్రత, ప్రయాణికుల భద్రతలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రహదారుల సమస్యతో ఆటో కార్మికుల కష్టాలు వర్ణణాతీతంగా ఉన్నాయని, రాబోయే టి.డి.పి ప్రభుత్వంలో ఆటో కార్మికుల కష్టాలను పరిశీలిస్తామన్నారు. ఆర్.టి.సి అవనిగడ్డ, నాగాయలంక ఆటో స్టాండ్ వడ్రంగి కార్మికులు , రిక్షా కార్మికులు పలు ప్రాంతాలలో అరుణ పతాకాలను ఎగురవేసి మే డే వేదుకలను ఘనంగా జరుపుకున్నారు.

ఎంసీఏ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠంలో ఈనెల 5వ తారీఖు వరకు జరిగే ఎం.పి .ఏ (రెండవ సంవత్సరం) నాలుగవ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు సోమవారం ప్రారంభమైనాయి. ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి పర్యవేక్షణలో కొనసాగిన పరీక్షలో 17 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తొలి రోజు గొల్ల కలాపం ప్రక్రియపై ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపుశ్రీనివాసులు తెలిపారు.

డైరెక్టర్ గా పదోన్నతి కోసం కార్మికుల జీవితాలను ప్రభుత్వం వద్ద తాకట్టుపెట్టిన వి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్: మాజీ మంత్రి దేవినేని ఉమా

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : వి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ ప్రభుత్వంతో డైరెక్టర్ గా పదోన్నతి కోసం లాలూచీపడి వేల మంది కార్మికుల జీవితాలను ప్రభుత్వం వద్ద తాకట్టు పెట్టారని మాజీ మంత్రి దేవినేని ఉమ విమర్శించారు. మే డే సందర్భంగా తెలుగు నాడు కార్మిక సంఘం ఆధ్వర్యంలో టి ఎన్ టి యు సి కార్యాలయం వద్ద కార్మిక జెండా ఆవిష్కరణ అనంతరం ఇబ్రహీంపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మోడ్రన్ డే 10 తలల రావణాసురుడు అవినీతి నేర రాక్షసుడు రూపంలో ముద్రించిన జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వి టి పి ఎస్ నుంచి కొండపల్లి చెరువుకు రిజెక్టెడ్ కోల్ మాత్రమే పంపించాల్సి ఉండగా, ఎంతో విలువచేసే పనికొచ్చే కోల్ ను చెరువులోకి వదిలేసి కోట్ల రూపాయలు దండుకుంటున్నారని, బకాసురులలాగా స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, బామ్మర్ది, మంత్రి పొరుగు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే వీరంతా కలసి దోచుకుంటున్న బూడిద డబ్బులను కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెట్టవచ్చు కదా అని అన్నారు. వీటన్నిటిని అసెంబ్లీలో ప్రశ్నిస్తాననే పది రూపాయలు 20 రూపాయలు నొట్ల ను చింపి, ఓటర్లను ప్రలోభ పరచి, మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న వసంత కృష్ణ ప్రసాద్ కు ఈ విషయంపై మీడియాకు సమాధానం ఎందుకు చెప్పరని ప్రశ్నించారు. తన స్వలాభం కోసం సంస్థ ఎదుగుదల కోసం చమటోడ్చి కష్టపడుతున్న కార్మికులు పొందవలసిన ఎన్నో లాభాలను ఖర్చు తగ్గింపు పేరుతో ప్రభుత్వంతో లాలూచీపడి కార్మికులకు సి ఈ ద్రోహం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, రాష్ట్ర సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, పార్టీ మండల అధ్యక్షులు రామినేని రాజశేఖర్, గరికపాటి శివ, కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి కౌన్సిలర్లు, తెలుగునాడు కార్మిక సంఘం నాయకులు డి స్వతంత్ర కుమార్, ఎం దుర్గారావు, అనేక సంఘాల కార్మికులు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పందనలో 25 అర్జీలు: ఎం ఆర్ ఓ

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : స్పందన కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ సమస్యలపై స్పందన కార్యక్రమం నకు 25 మంది అర్జీదారులు తమ సమస్యలను పరిష్కరించమని కోరుతూ ఆర్జీలు ఇచ్చారని స్థానిక తహసిల్దార్ సూర్యారావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అతిధి సింగ్ అధ్యక్షతన నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 25 అర్జీలు వచ్చాయని అందులో నివేశణ స్థలాలు, ల్యాండ్ లెవెలింగ్, ఓ టి ఎస్ క్రింద రిజిస్ట్రేషన్లు, రైస్, ఆరోగ్యశ్రీ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం లకు 14 అర్జీలు రాగా, పంచాయతీరాజ్ శాఖ సంబంధించి 6 అర్జీలు, పోలీసు శాఖకు సంబంధించి 2 అర్జీలు, ఐసిడిఎస్, అంగన్వాడి సమస్యలపై 3 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ అర్జీలపై త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఇళ్ళ లేఅవుట్ ల నందు లెవెలింగ్ చేయాలని, మిషన్ వాత్సల్య పథకంలో అర్జీలు స్వీకరించే సమయంలో ఇంటి పెద్ద మరణించిన వారి మరణమునకు సంబంధించిన ధ్రువీకరణ పత్రం కోరుచున్నారని, సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, లే అవుట్ ల నందు లెవెలింగ్ పూర్తి చేస్తామని, మిషన్ పథకానికి సంబంధించి ఎవరైనా అర్జీ దారులు కోరితే కుటుంబ పెద్ద యొక్క మరణమునకు గల కారణం గ్రామంలో విచారించి ధ్రువీకరణ పత్రం మంజూరు చేయమని పంచాయతీ సెక్రటరీలను సబ్ కలెక్టర్ అతిధి సింగ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, కొండపల్లి మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ వాణి మరియు ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

పింఛనుదారులకు ఈకేవైసీ తప్పనిసరి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ప్రభుత్వ ఉద్యోగులుగా రిటైర్‌మెంటు తీసుకున్న ఉద్యోగులంతా తప్పనిసరిగా ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని పింఛనుదారుల సంఘం నాయకులు కోరారు. విస్సన్నపేటలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో సోమవారం వారు మాట్లాడారు. ఈ నెల 10వ తేదీ లోగా ప్రతి పింఛనుదారుడు స్థానిక ఉపఖజానాశాఖ కార్యాలయంలో ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. పీఆర్సీ, డీయే బకాయిలను వెంటనే విడుదల చేయకుంటే సంఘం తరపున పోరాటం చేసేందుకు ప్రతి పింఛనుదారుడు సిద్ధపడాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రతి నెలా 1వ తేదీన పింఛను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్న విషయాన్ని పాలకులు గుర్తించాలని కోరారు. సమావేశంలో పింఛనుదారుల సంఘం నాయకులు ఎన్.సూరిరాజు, పి.ధనరాజు, కంకట మోహనరావు, జేటీ.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ ఏసీపీగా జనార్ధన్ నాయుడు

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ డివిజన్ ఏ సి పి గా కె జనార్ధన్ నాయుడు సోమవారం బాధ్యతలు చేపట్టారు, గతంలో ఏసిపి పనిచేసిన నాగేశ్వర్ రెడ్డి బదిలీ కాగా ఆయన స్థానంలో చిత్తూరు జిల్లా తిరుపతిలో ఏసీబీ పనిచేస్తున్న జనార్ధన నాయుడును సాధారణ బదిలీపై నందిగామ వచ్చిన ఆయనకు పోలీసులు స్వాగతం పలికారు, శాంతి భద్రత విఘాతం కలిగించిన, అసంఘిక కార్యక్రమాలు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు, ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు

పెనుగంచిప్రోలు ఎస్ఐగా దుర్గా ప్రసాద్

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా సిహెచ్ కే దుర్గాప్రసాద్ ను ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ కాంతిరాన టాటా నియమించడం జరిగింది. ప్రస్తుతం సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేయుచున్న హరి ప్రసాద్ ను బదిలీపై మైలవరం వెళ్ళనున్నారు. ఈ మేరకు కమిషనర్ ఆఫ్ పోలీస్ కాంతిరాన టాటా డిఓ ను విడుదల చేయడం జరిగింది.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మహాలక్ష్ముడు

విశాలాంధ్ర-వీరులపాడు: ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ క్రాంతి రానా టాటా ఆదేశాలతో వీరులపాడు మండల ఎస్సై గా మహాలక్ష్ముడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు మునుపు పని చేసిన ఎస్సై సోమేశ్వరరావు నందిగామలో ఎస్సైగా బాధ్యత స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మహాలక్ష్ముడు మాట్లాడుతూ మండలంలో అవాంఛనీయ కార్యకలాపాలు జరగకుండా, పేకాట కోడిపందాలు లాంటి జూద క్రీడలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు.

పట్టణంలో తటాకంగా మారిన జుజ్జురు రోడ్డు.

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల పట్టణంలో జుజ్జూరు రోడ్డు మోకాలి లోతు గుంతలతో పూర్తిగా అద్వాన దశకు చేరుకొని ఓ మోస్తారు జల్లులకే తటాకాన్ని తలపిస్తోంది. ఈ మార్గం లో ప్రయాణం నరక ప్రాయంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. గత నాలుగేళ్లుగా ఈ మార్గం అద్వా నంగా మారి ప్రజలు ఇబ్బంది పడు తున్నా పరిస్థితిలో నేటికీ మార్పు రాకపోవడం శోచనీయం.కంచికచర్ల లో సోమవారం తెల్లవారుజామున కురిసిన స్వల్ప వర్షానికే స్థానిక జుజ్జూరు రోడ్డుపై వర్షం నీరు చేరి చెరువును తలపించింది. గత నాలు గేళ్ళుగా వాహనదారులు గత్యంతరం లేక, వేరే మార్గం లేక ఈ రోడ్డుకు పడిన గుంటల్లోనే ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతూనే ఉన్నారు. కంచికచర్ల నుండి పెద్దాపురం వరకు రోడ్డు నిర్మాణానికి ఆర్ అండ్ బి శాఖ 18 కోట్లు నిధులు మంజూరు చేసింది. 2021 లో అప్పటి ఆ శాఖ మంత్రి మాలగుండ్ల శంకర నారాయ ణ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రోడ్డు పనులకు వేసిన శిలాఫలకం ఆవిష్కరించారు. ఏడాది తర్వాత వీరులపాడు మండలం పెద్దాపురం నుండి రోడ్డు పనులు ప్రారంభించా రు. కంచికచర్ల అక్షర కళాశాల వరకు రోడ్డు నిర్మాణ పూర్తి చేశారు. అసలు సమస్య ఇక్కడే ఉంది. కంచికచర్ల నెహ్రూ సెంటర్ వద్ద పాత జాతీయ రహదారిని కలిపే ప్రాంతం నుండి, భావన థియేటర్ సెంటర వరకు రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. ఎప్పటినుండో ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసమై కనీసం పాదచారులు కూడా నడవడానికి వీలు లేని పరిస్థితి ఏర్పడింది. పెద్ద పెద్ద గుంతలతో రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. చిన్న పార్టీ వర్షానికే గుంటలు నిండా నీరు చేరి చెరువు లను తలపిస్తోంది. తటాకాలుగా మారిన ఈ రోడ్డులో ప్రయాణించడం నరకయాతనగా మారింది. ద్విచక్ర వాహనదారులు తెలియక ఈ గోతు లలో పడి అనేక మంది గాయాల పాలయన సందర్భాలు ఉన్నాయి. సుమారు కిలోమీటర్ మేర ఈ మార్గంలో రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. రోడ్డు ప్రస్తుత అద్వాన్న పరిస్థితిని గమనించి అధికారులు, నాయకులు తక్షణం నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

తడిసి ముద్దయిన అవనిగడ్డ

విశాలాంధ్ర-అవనిగడ్డ : సోమవారం ఉదయం కురిసిన వర్షానికి అవనిగడ్డ తడిచి ముద్దయ్యింది. మండు వేసవిలో కూడా అల్ప పీడన ద్రోణి ప్రభావంతో వేకువజామున 5 గంటల నుండి 7 గంటల వరకు ఎడతెడుపు లేకుండా వర్షం కురవడంతో అంతర్గత రహదారులతో పాటు ప్రధాన రహదారులు సయితం జలమయమయ్యాయి. ఎస్.వి.ఎల్ విద్యాసంస్థల వద్ద నుండి చైతన్య స్కూల్ వరకు రహదారి పిల్లకాలువను తలపించేలా తయారయ్యింది. రెండవ వార్డులోని సుగాని కాలనీలో వర్షపు నీటితో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధాన రహదారి సయితం వర్షపు నీటితో మునిగి పోవడంతో వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతులు పంట పోలాలలోని కుప్పలను నూర్చకపోవడంతో మరో 10 రోజుల పాటు పంట పోలాలలోనికి ట్రాక్టర్లు వెళ్ళే పరిస్థితి లేదు. అక్కడక్కడా కాసిన మామిడికాయలు సయితం ఉదయం వేసిన ఈదుర గాలులకు రాలిపోయాయి. మొత్తం మీద అకాల వర్షం దివిసీమ కు నష్టాన్ని చేకూర్చింది.